ప్రతిపక్షాల ఎత్తులు సాగవు

అబిడ్స్, అక్టోబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఎత్తులు వేసినా బీఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ సానుభూతి పరుడు మహ్మద్ ఫైజల్ పెద్ద ఎత్తున తన అనుచరులతో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయనకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నందకిశోర్ వ్యాస్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాన్ని చేపట్టడం జరిగిందని వివరించారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్ని వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను చేపడుతున్నారని తెలిపారు. తిరిగి అధికారంలోకి రాగానే ఆహార భద్రత కార్డు కలిగి ఉన్న వారికి సన్నబియ్యం, ఆసరా పెన్షన్‌లను పెంచడం, రైతు బంధు సహాయాన్ని పెంచడం వంటి పథకాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న కుట్రలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపునకు సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలు దోహద పడ్తాయని పేర్కొన్నారు. వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ వహీద్ అహ్మద్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో గోషామహల్‌లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్, చిత్రంలో పార్టీ నాయకులు వహీద్ అహ్మద్

కేంద్ర బలగాలతో కవాతు

షాహినాయత్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న డీసీపీ బాలస్వామి, పోలీస్ అధికారులు

అబిడ్స్, అక్టోబర్ 29 : శాసనసభ ఎన్నికల నేపథ్యంలో సౌత్ వెస్ట్ జోన్ పరిధిలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి స్వీయ పర్యవేక్షణలో ఆదివారం కవాతు నిర్వహించగా అదనపు డీసీపీ అశ్వక్, గోషామహల్ ఏసీపీ కోట్ల వెంకట్‌రెడ్డి, షాహినాయత్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ నాగం రవీందర్, మంగళ్‌హాట్ ఇన్‌స్పెక్టర్ ఎ.రవికుమార్, ఎస్సైలు,100 మందితో కేంద్ర బలగాలు పాల్గొన్నాయి. షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ కవాతు బేగంబజార్ ఛత్రి, ఎంజే బ్రిడ్జి, జుమ్మెరాత్ బజార్, గోడేకిఖబర్, మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళ్‌హాట్ మార్కెట్, ఇందిరా నగర్, సీతారాంబాగ్, బోయిగూడతో పాటు దారుస్సలాం, అలస్క హోటల్ మీదుగా తిరిగి షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి మాట్లాడుతూ..ఎన్నికల నిబంధనలను రాజకీయ పార్టీలు పాటించాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటికే కేంద్ర బలగాలు చేరుకున్నాయని, ఆయా బలగాలు తనిఖీలు చేయడంతో పాటు పలు ప్రాంతాల్లో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు.

కేంద్ర బలగాలతో ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న పోలీస్ అధికారులు

జాతీయ ఐక్యత అవార్డుకు శ్రీభక్త్ రామ్

అబిడ్స్, అక్టోబర్ 29 : సర్దార్ వల్లాభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత అవార్డుకు సామాజిక సేవకుడు, ఆర్య సమాజ్ నాయకులు శ్రీ భక్త్‌రామ్‌ను ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆయనకు 31 న సుల్తాన్‌బజార్‌లోని ఆర్యకన్య విద్యాలయంలో అవార్డును ప్రదానం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి, ట్రిబ్యునల్ కోర్ట్స్ చైర్మన్ జస్టిస్ వామన్‌రావు దేశ్ పాండే ముఖ్యఅతిథిగా పాల్గొని అవార్డును ప్రదానం చేస్తారన్నారు. ప్రొఫెసర్లు, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు పాల్గొంటారని తెలిపారు.

డీఆర్సీ సెంటర్లలో పోలింగ్ సరళిపై శిక్షణ

డీఆర్సీ సెంటర్లలో సిబ్బందికి ఎన్నికల నిర్వహణ, పోలింగ్ సరళిపై శిక్షణ ఇస్తున్న మాస్టర్ ట్రైనర్స్

అబిడ్స్, అక్టోబర్ 29 : అసెంబ్లీ ఎన్నికల కోసం అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నారు. దీనికి గాను డీఆర్సీ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి అధికారులు శిక్షణను ఇచ్చారు. రెండు రోజులుగా పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ఆఫీసర్లకు ఎన్నికల నిర్వహణ, పోలింగ్ సరళిపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇవ్వడం జరిగింది. నాంపల్లి నియోజకవర్గం డీఆర్సీ సెంటర్‌లో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రొనాల్డ్ రోస్ పర్యటించి సిబ్బందితో చర్చించి వారికి పలు సూచనలను చేశారు. అంతే కాకుండా ఎన్నికల సంఘం నియామవళి అమలులో అందరూ కఠినంగా వ్యవహరించాలని రొనాల్డ్ రోస్ చెప్పారు. నవంబర్ 1 న సిబ్బందికి మరోమారు శిక్షణ ఉంటుందని నాంపల్లి ఆర్ఓ లావణ్య తెలిపారు.

ఓటర్లకు అవగాహన

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేలా జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక నాయకులతో కలిసి ఓటర్లకు అవగాహనను కల్పించారు. ఆదివారం నాంపల్లి నియోజకవర్గం

ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది, స్థానిక నాయకులు

లోని పలు డివిజన్లలో ఓటర్లకు ఓటు వేసే సమయంలో ఎలా వేయాలో వివరించారు. ఈవీఎంల వినియోగంపై ప్రజలకు చైతన్యం చేశారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



ప్రజలు ఎన్నికల పోలింగ్‌లో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలని కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌస్ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కె. కృష్ణదాస్ అన్నారు. ఆదివారం లంగర్‌హౌస్ డివిజన్ హరిదాస్‌పుర, ప్రశాంత్‌నగర్ ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కె.కృష్ణదాస్ ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు.

- మెహిదీపట్నం, అక్టోబర్ 29

మొదటి స్థానంలో అవినాశ్ శర్మ

సికింద్రాబాద్ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించిన 100 మీటర్ల ఫ్రీ స్టైల్ స్విమ్మింగ్ పోటీల్లో లంగర్‌హౌస్ ప్రాంతానికి చెందిన అవినాశ్‌శర్మ మొదటిస్థానంలో నిలిచారు. తెలంగాణ మాస్టర్ గేమ్స్ పోటీలను సికింద్రాబాద్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహించారు.ఈ అవినాశ్ శర్మ ప్రతిభ కనబర్చి మొదటిస్థానంలో నిలిచారు. దీంతో మాస్టర్ గేమ్స్ ప్రతినిధులు ఆయనకు మెడల్, మెరిట్ సర్టిఫికెట్‌ను ప్రదానం చేశారు. **- అబిడ్స్, అక్టోబర్ 29**

PUBLIC NOTICE

The general public is hereby to informed that my client **Mrs. Lalaji Ke Kavitha** W/o Mr. Lalaji Ke Raju, R/o Hyderabad, T.S. is Inter to Agreement Of Sale Paid the Advance amount **Purchase of the Property House bearing H.No.14-2-448/2, Corresponding GHMC No. 14-2-448/2/2, admeasuring 62.00 Square Yards or 51.87 Square meters, Situated at Chandanwadi, Goshamahal, Hyderabad, Telangana State.** With the owners Mr. B. Krishna Goud S/o Late. Sandaiah Goud R/o Hyderabad,T.S. If any person(s) having any right, interest or claim over the said property may contact the undersigned within (07) days from the date hereof with relevant documents, failing which sale deed would be executed and objections if any, received thereafter will not be entertained and deemed to have been waived.

Dt: 29/10/2023

T.D.S. ASSOCIATES
(C/O DHIRENDRA SINGH Advocate)
MOHAMMED SHUJAUDDIN ALIAS WASEEM, Shop No.5-6-3/24, MIM Building, Darrusalam, Aghapura, HYD.
9490932931 ; 9490467867.

ఎంప్లాయీస్ సొసైటీ సర్వ సభ్య సమావేశం

సమావేశంలో పాల్గొన్న సొసైటీ కార్యదర్శి కోటిరెడ్డి, చైర్మన్ తిరుమలరెడ్డి, కోశాధికారి వికాస్, తెలంగాణ కెనరా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ చైర్‌పర్సన్ మంజుల

అబిడ్స్, అక్టోబర్ 29 : మంజీరా కెనరా బ్యాంక్ ఎంప్లాయీస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎస్‌వీఎం హోటల్‌లో జరిగిన సమావేశంలో సొసైటీ కార్యదర్శి ఎ.కోటి రెడ్డి, చైర్మన్ పి.తిరుమలరెడ్డి, కోశాధికారి బి.వికాస్, తెలంగాణ కెనరా బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ చైర్‌పర్సన్ మంజుల పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. కెనరా బ్యాంక్ ఎంప్లాయీస్ సంక్షేమానికి ఏర్పాటు చేసిన సొసైటీ ద్వారా ఉద్యోగులకు మేలు జరుగుతోందన్నారు. 2022-23 సంవత్సరానికి చెందిన లావాదేవీలు, రాబోయే సంవత్సరానికి అవసరమైన బడ్జెట్ కేటాయింపు, లావా దేవీల ఆడిట్ అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. తమ సొసైటీలో చేరిన ప్రతి సభ్యునికి సంక్షేమం కోసం సొసైటీ పాటు పడుతుందన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జి.శ్రీనివాస్, బి.సూర్యకుమార్, వి.శివశంకర్‌రెడ్డి, ఎ.రాజశేఖర్, జె.రాజేంద్ర ప్రసాద్, జి.రాజశేఖర్ పాల్గొన్నారు.

కూచిపూడి.. తెలుగు జాతి సొంతం

నవ్యనాటక సమితి 65వ వార్షికోత్సవం సందర్భంగా సుల్తాన్‌బజార్‌లోని శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో నాయికాభినయం శీర్షికతో ఆదివారం నిర్వహించిన వర్క్ షాపులో కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత కళాకృష్ణ పాల్గొన్నారు. తెలుగు జాతి సొంతమైన కూచిపూడి నృత్యంలోని అభినయ విద్యలోని మెళకులు, సంప్రదాయ పద్ధతులను ఔత్సాహిక కళాకారులకు వివరించిన పండితులు డాక్టర్ నండూరి విద్యారణ్య స్వామి, నాట్య గురువులు సుధామాల, స్నేహ, విజయ్‌కుమార్ పాల్గొని ఘనంగా సన్మానించారు. **- తెలుగు యూనివర్సిటీ, అక్టోబర్ 29**